సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 5 ఏప్రిల్ 2024
పేజీలు : 8

# కందుకూరులో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



- కారు దిగి హస్తం పార్టీలో చేరిన జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- సబితమ్మ ముఖ్య అనుచరులు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 04):

2లో

## డ్వాక్రా మహిళాలకు

# వడ్డీలేని రుణాలు అందిస్తాం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 04):

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రాబోయే 5 సంవత్సరాలలోలక్ష కోట్ల రూపాయాలతో రాష్ట్రంలో డ్వాక్రా మహిళాలకు వడ్డీలేని రుణాలు అందిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తుక్కుగూడలో జనజతర సభకు జరుగుతుందన్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆశ వర్కర్లకు,అంగన్‌వాడీ ,మధ్యాహం భోజన వండే మహిళాలను అన్ని విధంగాలు అదుకుంటామని అన్నారు.రైతులకు రైతు బంధు డబ్బులు వేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన 100 రోజులలోనే 30 వేల ఉద్యోగాలను ఇచ్చామని పేర్కొన్నారు.ప్రతిపక్షాలు అడగక ముందే ఇచ్చిన హామిలను అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్‌దే అని అన్నారు.ఈ సభకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతల నుండి ప్రజలు తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఏవిధంగా అశ్వీరదీచారో మరోసారి అదే విధంగా అశ్వీరదీస్తారని ధీమా వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి,అరేందర్‌రెడ్డి, ,మండల అధ్యక్షులు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

#### సుదర్శన్ మృతికి పరోక్షంగా కారణమైన పట్లోళ్ల రాజేందర్ రెడ్డిపై

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు, మర్డర్ కేసు నమోదు

### ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్04):వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలోని హరిదాసుపల్లి గ్రామంలో గట్టేపల్లి సుదర్శన్ ఇల్లు నిర్మాణం సందర్భంలో గత నెల 4వ తారీఖు నాడు హరిదాసు పల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల రాజేందర్ రెడ్డి దళితుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సుదర్శన్ భార్యా అమృతమ్మ మరియు కుమారులు మల్లేష్ పై దాడి చేయడం జరిగింది.ఈ ఘటన పై పోలీస్ వారికి కంప్లైంట్ ఇచ్చిన సరైన న్యాయం జరకపోగా రాజేందర్ రెడ్డి అనే వ్యక్తి రెడ్డి అనే కుల ఆధిపత్య ధోరణి తో పరపతి ఉపయోగించి ఎంఆర్ఓ,ఎంపిడిఓ,ఆర్ఐ,సెక్రటరీ అధికారుల ద్వారా జేసిబి తో ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయడంతో పాటు భాదిత కుటుంబాన్ని అధికారులు దుర్భాషాలు ఆడటం జరిగింది. దీనితో అవమానానికి గురై సుదర్శన్ ఈ నెల 2వ తేదిన మధ్యాహ్నాం 12 గంటల సమయంలో తన సొంత పొలంలో చెట్టుకి ఉరి వేసుకొని మరణించడం జరిగింది. ఈ సంఘటన స్థలానికి చేరుకుని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు, ప్రజా సంఘాలు అని పాల్గొని బాధిత కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పి, నింధితుల మీద వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయించడం జరిగింది. కావున చట్ట ప్రకారం నింధితులను శిక్షించి బాధిత కుటుంబానికి 30 లక్షల రూపాయలు అందించి ప్రభుత్వ వారికి అండగా నిలవాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్, ధర్మ సమాజ్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి రాఘవేందర్ ముదిరాజ్, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు బిక్షపతి, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రాకేష్, వికారాబాద్ జిల్లా వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహెూత్సవాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04) : గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కల్యాణ వెంక టేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట మహో త్సవాలు క న్నుల పండుగగా జరు గుతు న్నాయి. ఈ వేడుకలు గురువారంతో ముగి శాయి. చివరి రోజు కావడంతో ఉదయం 6 గంటలకు ద్వారతోరణ ధ్వజకుంభారాధన, మూలమంత్ర హోమాలు, న్యాస హోమాలు, శాంతి హోమం, ద్వార తోరణ బలిహారణం, మహాపూర్ణాహుతి, 11.42 గంటలకు శ్రవణా నక్షత్రయుక్త ముధునలగ్నంలో కుంభప్రోక్షణ ప్రాణప్రతిష్ట, నయనోన్మేళనం, దిష్టికుంభం, ప్రథమ ఆరాధన, మంగళాశాసనం, శాత్తుమత్తై, తీర్థగోష్ఠి, శాంతి కల్యాణం, ఆశీర్వచనం, మధ్యాహ్నాం 2 గంటలకు అన్నవితరణ సాయంత్రం 6 గంటలకు శ్రీ భూనీళాసమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి శాంతి కల్యాణం వేద ఆశీర్వచనం, ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ 9 వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కొల్లూరు కిరణ్‌లు పాల్గొన్నారు.

# విజన్ ఫర్ మల్కాజ్‌గిరి..

## 'మోడీ గ్యారంటీ - ఈటల షురిటీ'



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): 2024 లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపే లక్ష్యంగా బీజేపీ నేత ఈటల రాజేందర్ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తాను దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం నుంచి గెలిచి... నరేంద్ర మోడీకి గిఫ్ట్‌గా ఇవ్వాలని.. ఈటల చూస్తున్నారు. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన.. విజన్ ఫర్ మల్కాజ్ గిరి పేరుతో.. " మోదీ గ్యారెంటీ - ఈటల షూరిటీ " నినాదంతో 7 ప్రత్యేకమైన హామీలతో ఈటల తన మేనిఫెస్టోను విడుదల చేశారు. ఇందులో 1- వికసిత్ మల్కాజ్‌గిరి.,2- స్వచ్ఛ మల్కాజ్‌గిరి, 3- నైపుణ్య/స్కిల్డ్ మల్కాజ్‌గిరి, 4- ఆరోగ్య/ఆయుష్మాన్ మల్కాజ్‌గిరి. 5- ఆత్మనిర్భర నారీ శక్తి మల్కాజ్‌గిరి, 6 - డిజిటల్/ఐటి ఆధారిత మల్కాజ్‌గిరి, 7- మేక్ ఇన్ మల్కాజ్‌గిరి అనే హామిలను ఈటల రాజేంద్ర మల్కాజ్‌గిరి ఓటర్లకు ఇచ్చారు. కాగా జాతీయ స్థాయిలో బీజేపీ పార్టీ తమ మేనిఫెస్టోను విడుదల చేయక ముందే ఈటల తన ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేయడంతో మాల్కాజ్ గిరి ఓటర్లు తీవ్ర స్థాయిలో చర్చించుకుంటున్నారు.



# తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు తోడ్పాటునివ్వాలి

**- గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమానాయక్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): మట్టిలో మాణిక్యాల్లాంటి గ్రామీణ క్రీడాకారులందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం  తగిన తోడ్పాటునిచ్చి ప్రోత్సహించాలని గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.హనుమానాయక్ కోరారు. క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిలకు ఎదిగి పుట్టిపెరిగిన సొంతప్రాంతానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం గోర్ బంజారా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్-2024 సేషన్ -7కు సంబంధించి రూపొందించిన వాల్ పోస్టర్లను హనుమానాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు హనుమానాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ జిబిపిఎల్ సెషన్ -7 ఈనెల12న ఉదయం 9-25 నిమిషాలకు ప్రారంభించడం జరుగుతందని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనువారు ఈనెల 10వరకు తమ జట్టుపేరును నమోదు చేసుకోవాలని, ఎంట్రీ కొరకు 8328213147, 9010322645, 7675937502, 9618999 045, 9848830250 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. టోర్నమెంట్‌కు హాజరయ్యే జట్లకు అల్పాహారంతో పాటు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇస్లావత్ బలరాంనాయక్, రాష్ట్ర నాయకులు రామావత్ లక్ష్మణ్‌నాయక్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్. భీమ్‌రావు నాయక్, గోర్ బంజారా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రామావత్ రవి రాథోడ్, పి. నరేష్‌నాయక్, పున్యా నాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల దకాణాలు తనిఖీ  క్రిమి సంహారక మందులు ఎమ్మార్పి రేట్లకు అమ్మకపోతే చర్యలు తప్పవు

**మండల వ్యవసాయ అధికారి రాజు**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04) : క్రిమి సంహారక మందులను రైతులకు ఎమ్మార్పి ధరలకు విక్రయించకుండ అదిక ధరలకు విక్రయించినట్లైతే చర్యలు తప్పవని తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. గురువారం మండలంలో ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేయడం జరిగినది. ఈ పందర్భంగా వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా, డిఏపి, ఎంఒపి, తగినంత నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచాలని దుకానదారులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మార్పి ధరలకు మాత్రమే రైతులకు అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, ఎరువుల దుకాన దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



దోమ,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04)ః దోమ మండలపరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులకు ఐనాపూర్ మస్జిద్‌లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన ముస్లిం మైనార్టీ సోదరులకు పండ్లు, ఫలాలు తినిపించి ఉపవాస దీక్షలను వీరవింపజేశారు. ఈ కార్యక్రమంలో జాఫర్ , సర్దార్, జాంగిర్ , రావుఫ్, ఆసన గౌడ్ ,స్థానిక నాయకులు ముస్లిం సోదరులు ముస్లిం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సేవాలాల్ సేన జిల్లా ధర్మ జాగరణ అధ్యక్షులు శ్రీశ్రీ కిషన్ మహారాజ్



దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః
దోమ మండల పరిధిలో ని పల్గు తాండ గ్రామం సామన్ గడ్డ తాండా లో బాల్య, బుజ్జి బాయి పుత్రుడు రమేష్ రేణుకపెళ్లి వేడుకలకు వెళ్లినసేవాలాల్ సేన జిల్లా ధర్మ జాగరణ అధ్యక్షులుశ్రీశ్రీ కిషన్ మహారాజ్ సేవాలాల్ సేన తరుపున వారికి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం నూతన వదు వరులను ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో దామ్ల నాయక్, శంకర్,బాల్య, సంతోష్,మున్న, చందు,శివ,విష్ణు,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ సాంప్రదాయాలపట్ల అవగాహన కల్పించాలి

**- గ్రాడ్యుయేషన్ వేడుకల్లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): విద్యార్థుల్లో చిన్నతనం నుంచే మన సంస్కృతీ సాంప్రదాయాలపట్ల అవగాహన కల్పించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ వేడుకల్లో గుడిపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే సత్ప్రవర్ధన అలవర్చుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. సోషల్ మీడియా, డ్రగ్స్ వంటివాటికి దూరంగా ఉండేలా చూడాలన్నారు. సమాజంలో జరిగే అనర్థాలపట్ల చిన్నారులకు ముందే వివరించి చైతన్య పరిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకునేందుకు కష్టపడి చదవాలన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న మంచి, చెడులపై అవగాహన ఉంటే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వాతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కందుకూరులో బీఆర్‌ఎస్‌కు బిగ్ షాక్

**కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 04):** లోక్‌సభ ఎన్నికల ముంగిట మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో బీఆర్‌ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. బీఆర్‌ఎస్ పార్టీ కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ముఖ్య అనుచరులు, కాంగ్రెస్ పార్టీ చేవేళ్ళ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి  సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాజీ ఎంపీపీ పల్స మహేష్ గౌడ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర సాయిలు, మాజీ ఎంపీటీసీ వట్నాల ఈశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు మంద సాయిలు,బుక్క మహేష్, శ్రీదేవి శేఖర్‌రెడ్డి, ఆనేగౌని దేవి పాండుగౌడ్, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు కొలను విఙ్ఞేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, తిమ్మాపూర్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పలు శుభకార్యాలకు హాజరైన సిఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04) : మండల కేంద్రానికి చెందిన గోవిందు నవీన్ కుమార్ కుమారుల నూతన పుట్టు వస్త్రాలంకరణ మహోత్సవం దేవకి గార్డెన్‌లో గురువారం నిర్వాహించగా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి దీవించారు. కందుకూర్ పట్టణంలో నవారు బాల్ రెడ్డి గార్డెన్స్‌లో కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన అనపూసల రామకృష్ణ కుమార్తె రమాదేవి, శివసాయిల వివాహానికి హాజరై నూతన వధూవరులను  ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆమనగల్ మండలం సీతారాం నగర్ తండాలో కోనాపూర్ గేట్ తండా మేగావత్ బాజ రాము నాయక్  కుమారుడు నరేష్ నాయక్ , సుష్మితల వివాహానికి హాజరై నూతన వధూరను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూన రవి, దశరథ్ నాయక్, సుదర్శన్ రెడ్డి, మల్లేష్ , పాండు, విజయ్ కుమార్, గులాం హుసేన్, శీను, రవి, చంద్రకుమార్ , గోపాలకృష్ణ , గణేష్ , అరుణ్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జనజాతర సభకు కాంగ్రెస్ శ్రేణులంతా ఉప్పెనలా తరలిరావాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటి కేంద్రంలో కాంగ్రెస్‌కు అవకాశమే లక్ష్యంగా టిపిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలో ఈనెల 6న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జనజాతర బహిరంగసభ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి తెలిపారు.ఈ బహిరంగసభకు ఏఐసిసి నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గె, పలువురు కాంగ్రెస్ జాతీయనేతలు హాజరవుతున్నట్లు  ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో గురువారం  కొండల్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి  జనజాతర సభతో శ్రీకారం చుట్టనున్నట్లు, జనజాతర బహిరంగసభకు సంబంధించిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ అగ్రనాయకులు ప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఈ బహిరంగసభకు ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే కాకుండ ప్రజలు, పార్టీ అభిమానులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జిల్లాలో ఇప్పటి వరకు రూ.5,31,61,970/- నగదు సీజ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృఎందాల ద్వారా గడిచిన 24 గంటల్లో రూ. 27,12,390/- నగదు, 8,23,500/- రూపాయల విలువ గల ఇతర విలువైన వస్తువులను,155.90 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. నగదు, ఇతర వస్తువుల పై  12 పిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కరించినట్లు, 6 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు  ఆయన తెలిపారు. 55 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు.జిల్లాలో ఇప్పటి వరకు 5 కోట్ల 31 లక్షల 61 వేల 970/- రూపాయల నగదు, ఒక కోటి 72 లక్షల 46 వేల 788/- రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్  చేసినట్లు ఆయన తెలిపారు. 19,179.81 లీటర్ల మద్యం పట్టుకుని 133 కేసులు నమోదు చేసి 132 మందిని అరెస్ట్ చేశామని, 2324 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు  జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.

## మాస్టర్స్ ప్రోగ్రాంలను అభ్యసించడం ద్వారా

# విదేశాల్లో మంచి ప్రయోజనాలు

### ఇంటర్నేషనల్ స్టడీస్ సెంటర్ సంచాలకుడు డోవిల్ జోడెనైట్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 04):మాస్టర్స్ ప్రోగ్రాంలను అభ్యసించడం ద్వారా విదేశాల్లో మంచి ప్రయోజనాలు ఉంటాయని ఇంటర్నేషనల్ స్టడీస్ సెంటర్ సంచాలకుడు డోవిల్ జోడెనైట్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో గురువారం ఇంజినీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులకు ఐరోపాలో ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలపై సమగ్ర మార్గదర్శకత్వం అందించేందుకు వాల్మీకి ఫారిన్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ సహకారంతో సంస్కృతీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ స్టడీస్ సెంటర్ గౌరవ సంచాలకుడు డోవిల్ జోడెనైట్, లిథువేనియాలోని విల్నియస్ టెక్ విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ జూలియస్ క్రిస్కెవిసియస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాల్లో మాస్టర్స్ ప్రోగ్రామ్ లను అభ్యసించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని, యూరప్ లో అందుబాటులో ఉన్న విభిన్న అకడమిక్ ఆఫర్లు, అంతర్జాతీయ గ్రాడ్యుయేట్ల కోసం ఎదురుచూస్తున్న శక్తివంతమైన కెరీర్ అవకాశాలతో సహా అనేక అంశాలను సదస్సులో విద్యార్థులకు అవగాహన కల్పించారు. లిథువేనియాలోని ప్రసిద్ధ ప్రభుత్వ సంస్థ విల్నియస్ టెక్ విశ్వవిద్యాలయంలో అకడమిక్ ఎక్సలెన్స్-పరిశోధన అవకాశాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష సమాచారం ఇచ్చారు. డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపును అందించడం, సరిహద్దులకు అతీతంగా వారి ఆకాంక్షలను పెంపొందించడం ముఖ్యమని నొక్కిచెప్పారు. ఇలాంటి సుసంపన్నమైన అవకాశాలను కల్పించడంలో వాల్మీకి ఫారిన్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ భాగస్వామ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సంస్కృతీ గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూట్స్ డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, సంస్కృతీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఉదయకిరణ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ నీలంసింగ్ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కన్వీనర్ అసీన్ సెమినార్ సజావుగా జరిగేలా చూసుకున్నారు, ఈ సందర్భంగా సెమినార్ ఉత్సాహభరితమైన ప్రశ్నోత్తరాల సెషన్ తో ముగిసింది.





ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి జన్మదిన వేడుకలకు మల్కాజ్ గిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 04):



తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి అదంకి దయాకర్ కి నాగారం మున్సిపల్ ప్రెసిడెంట్ ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ పంగ సంతోష్, భాస్కర్ నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు....
కీసర,మేజర్ న్యూస్:

# కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ ముఖ్య నేతలు

### తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కీసర మాజీ ఎంపీపీ సుజాత మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నారాయణ



కీసర,మేజర్ న్యూస్:గులాబీపాటికి ఒక్కొక్కరుగా కీసర మండలంలో బైబై చెబుతూ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరికలు కార్యక్రమం జరిగింది. ఈ మేరకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ఉత్సాహులను కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కీసర మండల రాజకీయాల్లో ఉత్సాహంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల



మాజీ ఎంపీపీ రామారం సుజాత, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ వారి బృందంతో కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున్న చేరారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అభిమానులు ఎంతోమంది ఉన్నారని తిరుగులేని శక్తి కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు. 60ఏండ్ల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు పోరాటంను గుర్తించి అమరుల త్యాగాలను ఆపేందుకు అమ్మ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రంను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని తెలియజేశారు. సమావేశంలో కార్యక్రమంలో కీసర గ్రామశాఖ కాంగ్రెస్ అద్యక్షుడు జూపల్లి రవీందర్, నాయకులు దాడి ధర్మేందర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మధు యాదవ్, బత్తుల వేణు, నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4): కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రసిడెంట్ రాజు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చడంలో చలివేంద్రం దోహదం : రాగిడి లక్ష్మారెడ్డి

ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 04): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదపడుతుందని మల్కాజ్ గిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి జన్మదినం సందర్భంగా యంనంపేట్ చౌరస్తాలో మల్లారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైస్ చైర్మన్ జన్మదిన వేడుకకు హాజరైన రాగిడి లక్ష్మారెడ్డి మాధవరెడ్డి చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలో కోంత సమాజ సేవ కోసం వేచించాలని కోరారు. ఎండలు తీవ్రమైన నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్



డాక్టర్ భద్రారెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు రమాదేవి, అంజి గౌడ్, వెంకట్ రెడ్డి, అనురాధ, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బర్ల హరిశంకర్ ముదిరాజ్, నాయకులు చిలుకూరి గోపాల్ రెడ్డి, మేకల నర్సింగ్ రావు, ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీశ్రీ కిషన్ మహారాజ్



దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04)ః దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ హుస్సేన్ నాయక్ తాండాలో శ్రీ పీర్య నాయక్, శాంతి బాయి పుత్రుడు నవీన్ (కానిస్టేబుల్) జ్యోతిపెల్లి వేడుకలకు వెళ్లినసేవాలాల్ సేన జిల్లా ధర్మజాగరణ అధ్యక్షులుశ్రీశ్రీ కిషన్ మహారాజ్,సెవాలాల్ సేన తరుపున వారికి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్, దామ్ల నాయక్,తుల్చ ,సంతోష్,శంకర్,హన్మంతు,రాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి నూతన వదు వరులను ఆశీర్వాదం అందించారు.

# మూడేండ్లుగా బిల్లులు కడుతున్నాం.. వసతులెందుకు కల్పించరు సారూ..!

**- తహసీల్, గ్రామపంచాయతిలకు నిర్ణీత రుసుము చెల్లించి అనుమతులతో ఇల్లు నిర్మించుకున్న గౌడ కుటుంబం**

**- ఇల్లు కట్టుకుని నిబంధనల మేర విద్యుత్‌శాఖకు మీటర్ డిడి రుసుము చెల్లించి తదనంతరం మూడేండ్లుగా కర్రల సపోర్ట్‌తో కనెక్షన్ పొంది నెలనెలా బిల్లులు చెల్లిస్తున్న వైనం - ఈదురుగాలులకు కర్రలు ఒరిగి ప్రమాదపుటంచున ప్రమాదకర జీవనం**

**- విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించి స్థంభాలు ఏర్పాటుచేయాలంటూ బాధిత కుటుంబం వేడుకోలు**



రౌతు అంజయ్యగౌడ్ ( బాధిత కుటుంబీకుడు)

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను, మెరుగైన సేవలందించేందుకు తాము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పాలక ప్రభుత్వాలు పేర్కొం టుండగా మాడ్గుల మండల విద్యుత్‌శాఖ అధికారుల తీరు మాత్రం.. అంతా మా ఇష్టం.. మేం ఏం చేసినా అడిగే వారెవ్వరూ అన్న చందంగా వుందని మండలకేంద్రానికి చెందిన ఓ బాధిత కుటుం బీకులు ఆరోపిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాల యంలో 6వేల రూపాయల రుసుము చెల్లించి వ్యవసాయభూమిలో కొంతభాగం వ్యవసాయేతర భూమిగా మార్చుకుని, స్థానిక గ్రామపంచాయతిలో నిర్ణీత రుసుము చెల్లించి ఇంటి నిర్మాణం పూర్తిచేసుకున్న తాము విద్యుత్ కనెక్షన్ కొరకు డిడి చెల్లించగా ఆ శాఖ అధికారులు మీటర్‌ను కేటాయించి గత మూడేండ్లుగా నెల నెలా మా నుండి బిల్లులు వసూలు చేస్తున్నారుగాని మా ఇంటివరకు విద్యుత్ స్థంభాలు ఏర్పాటుచేయడం లేదంటూ వారు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మాడ్గుల మండల కేంద్రంలో కాటమయ్యగడ్డకు చెందిన రౌతు అంజయ్యగౌడ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్ణీత రుసుము చెల్లించి మాడ్గుల -ఆమనగల్లు ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న తన వ్యవసాయ భూమిలో కొంతభాగం వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతిలో నిర్ణీత రుసుముతో అనుమతులు పొంది ఇంటి నిర్మాణం సైతం పూర్తిచేసుకున్న అంజయ్యగౌడ్ కుటుంబీకులు గత మూడేండ్ల కిందట తమ ఇంటికి కరెంట్ కనెక్షన్ మంజూరుచేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు డిడి రూపంలో రుసుము చెల్లించగా మీటర్‌ను అమర్చిన అధికారులు సదరు ఇంటి సమీపం వరకు విద్యుత్ స్థంభాలు ఏర్పాటుచేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నట్లు బాధిత కుటుంబీకులు పేర్కొంటున్నారు. దీంతో తాత్కాలికంగా సుమారు 200 మీటర్ల దూరంలో ఉన్న విద్యుత్ స్థంభం నుండి మధ్య మధ్యలో కర్రలు పాతి తమ ఇంటికి కరెంట్ కనెక్షన్ తీసుకున్నామని, వర్షాకాలంలో ఈదురు గాలులకు సపోర్ట్ కర్రలు ఒరిగి ప్రమాదం పొంచివుండడమే కాకుండ గాలులకు వైరు తెగిపడి తరుచూ ఇబ్బందులకు గురవుతున్నట్లు అంజయ్యగౌడ్ కుటుంబీకులు వాపోతున్నారు. కాగా తమ ఇంటి వరకు విద్యుత్ స్థంభాలు ఏర్పాటుచేయించేలా చూడాలని మాడ్గుల మండల విద్యుత్‌శాఖ ఏ.ఇతో పాటు మండల ప్రజాప్రతినిధులు, స్థానికులను బ్రతిమిలాడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నెల నెలా క్రమం తప్పకుండ బిల్లులు వసూలు చేస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు తమ సమస్యను ఎందుకు గుర్తించడం లేదో అర్థం కావడం లేదని,రాబోవు వర్షాకాలం ఈదురు గాలులను దృష్టిలో ఉంచుకొని వెంటనే మా ఇంటి సమీపం వరకు విద్యుత్ స్థంభాలు ఏర్పాటుచేసేలా ఆ శాఖ అధికారులు చొరవ చూపాలని, లేనిపక్షంలో తమ కుటుంబం మాడ్గుల మండల ప్రజాప్రతినిధులు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విన్నపిస్తామని అంజయ్యగౌడ్ పేర్కొన్నాడు. కాగా ఈ విషయమై మాడ్గుల విద్యుత్‌శాఖ ఏ.ఇ శ్రీనివాస్‌రావును మేజర్‌న్యూస్ వివరణ కోరగా నివాస గృహాలకు దూరంగా వున్న రౌతు అంజయ్యగౌడ్ ఇంటికి మీటర్ తమశాఖ నుండి ఎలా అలాట్ చేశారో తెలియదని, వారి ఇంటి వరకు కనీసం రెండు స్థంభాలైన అవసరముంటాయని, ప్రస్తుతం మాడ్గుల సబ్‌స్టేషన్‌కు స్థంభాల కొరత ఉన్నందున స్థంభాలు రాగానే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



అంజయ్యగౌడ్‌కుటుంబీకులు చెల్లిస్తున్న విద్యుత్ బిల్లు, కేటాయించిన మీటర్

## జన జాతర సభను విజయవంతం చేద్దాం : అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్04):ఈనెల 6న తుక్కుగూడలో జరగబోయే జన జాతర సభను విజయవంతం చేయాలని కోరారు కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి. తుక్కుగూడలో నిర్వహించే జన జాతర సభ ప్రాంగణాన్ని గురువారం తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ భామ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అబూ బీన్ అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**-భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలి**

**-మోడీని మరోసారి ప్రధానిగా చూడాలంటే చేవెళ్లలో బీజేపీని గెలిపించాలి -బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 4) : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... దేశ ప్రజలకు మంచి భవిష్యత్తు ప్రధాని నరేంద్రమోడీ పాలనతోనే సాధ్యమవుతుందని, దేశభవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని సూచించారు. మోడీ ప్రభుత్వం అన్ని రంగాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని మరింత అభివృద్ది చెందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న పథకాలతో కోట్ల మంది పేదలు లబ్దిపొందారని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 400సీట్లు గెలిచి దేశానికి మళ్లి మోడీ ప్రధాని ఖాయమన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఉత్తుత్తి గ్యారంటీల మేనిఫెస్టోలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న పార్టీలకు బుద్ది చెప్పాలన్నారు. వందల ఏళ్ల నుంచి పరిష్కారానికి నోచుకోని రామమందిరం, ఆర్థిక 370రద్దు, ట్రిపుల్ తలాక్ లాంటి సమస్యలు పరిష్కరించిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందన్నారు. మోడీని మరోసారి ప్రధానిగా చూడాలంటే చేవెళ్ల పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారికి వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు కాలనీలలో ఇటివల విద్యుత్ కోతలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగొప్పుల హరీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంప్రసాద్, సామాజిక కార్యకర్త రాజేశఖర్‌లు విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీరింగ్ ఎల్.గోపాల్‌ను కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత కొద్ది రోజులుగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. అంతేకాకుండా ప్రజలు రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్య అరగంట, గంట కాకుండా నిరంతరాయంగా విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా పరీక్షలకు సిద్ధమయ్యే వారు పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలని ప్రశ్నించారు. ఈ మేరకు స్పందించిన ఎల్.గోపాల్ వెంటనే ఏఈకి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కెపాసిటీ సమస్యతో విద్యుత్ సమస్య ఎదురవుతుందని, త క్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ అఫ్జల్ బేగ్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 04): లోక్ సభ ఎన్నిక ల్లో విజయమే లక్ష్యంగా శనివారం తుక్కుగూడలో నిర్వహించే తెలంగాణ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్ తెలిపారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మధన్‌పాల్ రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, నర్సింహలతో కలిసి మాట్లాడుతూ... తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో గత అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటి ంచిదన్నారు. లోక్ సభ ఎన్నిలకు సంబంధించిన జాతీయ స్థాయిలో గ్యారంటీలను ప్రకటించనున్నారని తెలిపారు. బహిరంగ సభకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. కందుకూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4 )ఆమనగల్లు పట్టణానికి చెందిన బిజెపి నాయకుడు జెనిగల యాదగిరి జంగమ్మల కూతురు అఖిల వివాహం రమేష్ యాదవ్ తో పట్టణంలోని. వెంకట నరసింహ గార్డెన్ లో జరిగింది ఈ వివాహ వేడుకల్లో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు వస్పుల జంగయ్య, కాంగ్రెస్ నాయకులు వర్గాల శ్రీను, శ్రీనివాస్, మైసయ్య, వెంకటయ్య, కృాఎష్ణయ్య, శేఖర్, తదితరులు హాజరై వధూవరులను

# జిల్లాలో సైబర్ నేరాల నివారణే లక్ష్యం

### జిల్లా ఎస్పీ ఎన్. కోటి రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 04): జిల్లాలోని సైబర్ నేరాల నివారణే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్‌తో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నారు తీరు నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యల పై చర్చించారు. సైబర్ నేరాలపై పిర్యాదు చేసేందుకు, బాధితులు తమ కేసులకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు అనువుగా సైబర్ వారియర్స్ కు నూతన మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్ ను ఎస్పీ గారు సైబర్ వారియర్స్ కు అందించారు. ఈ సందర్బం గా ఆయన మాట్లాడుతూ... కాలానుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ వారియర్స్ తమ పోలీస్ స్టేషన్ ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితుల నుండి పిర్యాదు అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, సైబర్ వారియర్స్ ఎప్పటికప్పుడు



సైబర్ వారియర్స్‌కు మొబైల్స్‌ను అందజేసిన జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

సైబర్ నేరాలపైనా కొత్త విషయాలను నేర్చుకోవాలి, సైబర్ నేరాల పైన వచ్చిన పిర్యాదులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దు, సైబర్ వారియర్లు సైబర్ నేరాలకు సంబంధించిన అన్నీ విషయాల పట్ల అవగాహన కల్గి జిల్లా లో సైబర్ నేరగాళ్ల ఆటకట్టించాలని, జిల్లాలో జరుగుతున్నా సైబర్ నేరాలకు సంబంధించిన రికార్డ్లను ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ .రవీందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్04):నీటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ, పంచాయతీ శాఖ అధికారులతో ఆయన గురువారం తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బోరేవెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేపట్టే దిశగా మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే వెంటనే మరమ్మత్తుల పనులకు పూనుకొని వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా పైపులైను లు పగిలిపోయినట్లయితే అధికారుల వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలో గ్రామాల వారీగా బోర్ వెల్స్, చేతి పంపుల మరమ్మతులకు సంబంధించి న ఎన్ని ఉన్నాయో, వాటికి ఎంత ఖర్చవుతుంది అనే వివరాలను సమర్పించాలని ఆయన అధికారులు సూచించారు.ప్రజలకు త్రాగునీరు అందించడంలో అలసత్వం వహించకూడదని సూచిస్తూ.. ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా



పొదుపుగా వాడుకోవాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అనివార్య కారణాలవల్ల నిలిచిపోయినట్లయితే ప్రత్యామ్నాయంగా త్రాగు నీటిని అందించేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. నీటిని అందించడంలో ఇబ్బందిగా ఉన్న గ్రామాల్లో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని నీటి సరఫరకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల అవసరాలను బట్టి నీటి ట్యాంకుల ద్వారా కూడా సరఫరా చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబు శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారులు సంధ్యారాణి, శంకర్ నాయక్, మిషన్ భగీరథ డిఇ లు సుబ్రమణ్యం, రత్న ప్రసాద్, శశాంక్ మిత్రలు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

### నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి




బషీరాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 04): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, అధ్యక్షతన గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై , ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమావేశం దృష్టికి , ఎంపిటిసిలు శ్రీనివాస్, శ్రీదర్ తీసుకువచ్చారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని ఎంపిటిసిలు సభ దృష్టికి తేగా సంబంధిత అధికారులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేశారు.

డిస్ట్రిక్ ఆడిట్ ఆఫీసర్ వీరభద్రయ్య మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు పరిష్కరించాలన్నారు. మండల ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎండాకాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వెళ్లే కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పని వేళలు కాకుండా అత్యవసరమైతే తప్ప బయటికి రాకుండా వడదెబ్బకు గురికాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసీల ఫోరమ్ అధ్యక్షులు వడ్డే శ్రీనివాస్ ఎంపిటిసిలు శ్రీధర్, రాజు, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ , వివిధ శాఖల అధికారులు ఎంపీ ఓ రమేష్ ఎంఈఓ సుధాకర్ రెడ్డి పంచాయతీరాజ్ ఏఈ వంశీ కృష్ణ, నావల్గా పిహెచ్సి డాక్టర్ ఎంబిబిఎస్ గోపాల్, ఏటీఎం ఐసిడిసి వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు తుక్కుగూడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి



కొడంగల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త తదితరులు పిలుపునిచ్చారు. గురువారం వారు కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ నుంచి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మైనారిటీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఆసిఫ్‌ఖాన్, తార్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎస్సల భాస్కర్, జీ.రాంరెడ్డి, మల్లేశ్, జీ.రాము, సాయిరెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కొడంగల్ పట్టణ అధ్యక్షుడిగా జి.సర్వేశ్వర్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4): భారతీయ జనతా పార్టీ కొడంగల్ పట్టణ అధ్యక్షుడిగా జి.సర్వేశ్వర్‌ను నియమించారు. కొడంగల్ పట్టణానికి చెందిన జి.సర్వేశ్వర్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జి.సర్వేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడంతో బీజేపీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై నీతి నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో పని చేస్తానని తెలిపారు. కార్యకర్తలతో కలిసికట్టుగా పని చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టపర్చుతూ మరింత బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనను కొడంగల్ పట్టణ అధ్యక్షుడిగా నియమించడంతో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఈరమ్మదేవత విగ్రహ ప్రతిష్టాపన



ఈరమ్మ విగ్రహానికి ప్రతిష్టాపన పూజలు

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): కోటపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులపాటు నూతనంగా నిర్మించిన ఈరమ్మ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణలతో వైభవంగా కొనసాగింది. బుధవారం, గురువారం రెండు రోజులపాటు ఈరమ్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం బోనాలతో నైవేద్యాలు సమర్పించి నూతనంగా నిర్మించిన దేవాలయంలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఈరమ్మ దేవతకు బోనాలతో నైవేద్యాన్ని తీసుకువెళ్తున్న మహిళలు

# కులం కారణంగా ప్రధాని మంత్రి కాకుండా తిరస్కరించబడ్డ వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

## బిఆర్ఎస్ పార్టీ బడంగ్పేట్ మున్సిపల్ ఉపాధ్యక్షులు తిమ్మనీ గిరిష్




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04): ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాటం చేస్తూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని బి ఆర్ ఎస్ బడంగ్పేట్ ఉపాధ్యక్షులు తిమ్మని గిరీష్ అన్నారు. తన జాతి జనులను విద్యావంతులుగా ఆత్మ అభిమానం కలవారిగా చేయాలన్నదే ఆయన లక్ష్యమని బి ఆర్ఎస్ పార్టీ బడంగ్పేట్ మున్సిపల్ ఉపాధ్యక్షులు తిమ్మన గిరీష్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి నేడు జరుపుకుంటున్న వందనాలు తెలియజేశారు. గురువారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, జగ్జీవన్ బీహార్లోని షాబాద్ జిల్లా చంద్ర గ్రామంలో 1908 ఏప్రిల్ 5న సంతోషాభిలా బసంతి దేవి లకు జన్మించారని పేర్కొన్నారు. ఆయన చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవించాడని తెలిపారు. ఆ పాఠశాలలోని విద్యార్థులకు మంచినీళ్లు తాగడం కోసం రెండు కుండలు ఏర్పాటు చేశారనీ,ఒక కుండపై హిందూ పాని మరో కొండపై ముస్లిం పానీ అని రాసి ఉంది. అంటే హిందూ పాని అని రాసి ఉన్న కుండలోని నీటిని హిందూ విద్యార్థులు ముస్లిం పాణి అని రాసి ఉన్న కొండలోనే నీటిని ముస్లిం విద్యార్థులు తాగేవారన్నమాట ఆ పాఠశాలలో చదువుతున్న 14 సంవత్సరాల వయసుగల ఒక విద్యార్థి తాను హిందూ మతానికి చెందిన వాడిని కాబట్టి హిందూపాని అని రాసి ఉన్న కుండలో నీటిని తాగాడు అయితే మిగతా హిందూ విద్యార్థులు అందరూ ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. ఎందుకంటే ఆ నీళ్లు తాగిన పిల్లవాడు ఒక దళిత విద్యార్థి మతాల మధ్య కులాల మధ్య అంతటి వివక్ష ఉండేది ఆ రోజుల్లో విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో ఆ పాఠశాల ప్రిన్సిపల్ దళిత పాణి అనే పేరుతో మూడో కుండను ఏర్పాటు చేశారనీ గిరీష్ అని అన్నారు. ఈ కుల వివక్షతను 14 ఏళ్లలోని ఆ దళిత విద్యార్థి వ్యతిరేకించి దళిత పాని అని రాసి ఉన్న కుండను పగలగొట్టి తన నిరసన వ్యక్తం చేశారు. ఇలా కుల వివక్షతలు ప్రత్యేకంగా ఉన్న దళిత పాని అని రాసి ఉన్న కుండను ఆ విద్యార్థి పలుమార్లు పగలగొట్టడం ఇక ఆ పాఠశాల ప్రిన్సిపాల్ చేసేదేమీ లేక కులం పేరుతో ఏర్పాటు చేసిన ఆ నీళ్ల కుండలు శాశ్వతంగా తొలగించి వేశారు. ఆ విద్యార్థి కుల వివక్షపై పోరాటం చేసి విజయం సాధించిన స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. జీవితాంతం దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడిగా బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు. దాదాపు 50 సంవత్సరాలు పాటు కేంద్రంలో పార్లమెంటు సభ్యుడిగా 32 సం.. ల సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా రెండేళ్లు పాటు భారత ఉప ప్రధానమంత్రిగా భారతదేశానికి ఎన్ని లేని సేవలు అందించారు. పలు కీలకమైనటువంటి శాఖలను ఆయన నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయంలో రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడిని సాధించడానికి ఆయన ఎంతో గాను కృషి చేశారు. ఒక విసిరి వేయబడ్డ అణగారిన జాతిలో పుట్టి కుల వివక్షత గురి అయ్యి ఎన్నో అవమానాలను ఎదుర్కొని తన మేధా సంపత్తితో అంచలంచెలుగా ఎదిగి అత్యున్నత స్థానాలను అధిరోహించిన ఒక అపాధారణ వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ నీటి యువతకు ఆయన జీవితం ఒక స్ఫూర్తిదాయకం ఒక సాధారణ వ్యక్తిని అసాధారణ వ్యక్తిగా మార్చేసింది ఒక విద్యకు మాత్రమే ఉన్నదని ప్రగడగా నమ్మిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు అని కొనియాడారు. ఇలాంటి మహానుభావునికి భారతరత్న అవార్డు పురస్కరించాలని బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు తిమ్మన గిరీష్ పేర్కొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల యువతకు రక్షణ కల్పించండి

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04): దక్షిణాది రాష్ట్రాల యువతకు ఇతర రాష్ట్రాలలో రక్షణ లేకుండా పోయిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ జిల్లాలో హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ సింగ్ సైని నీ కలిసి ఈ విషయం చెప్పినట్లు మా ప్రతినిధికి టెలిఫోన్ ద్వారా తెలిపారు. ఆయన నాయక్ సింగ్ సైని కలిసి ఇటీవల తరచుగా దక్షిణాది రాష్ట్రాల యువత ఉపాధి వ్యాపార నిమిత్తం హర్యానాలో నివాసం ఉన్నవారికి అక్కడ సంఘవిద్రోహశక్తుల వేధింపులతో రక్షణ లేకుండా పోతుందని హర్యానా నూతన ముఖ్యమంత్రిగా నాయక్ సింగ్ సైని నీ కలిసి వినతి పత్రం సమర్పించినట్లు వారికి సమస్యను వివరించినట్టు తెలిపారు. ఇటీవల హైదరాబాదు వాసులకు వివిధ ప్రాంతాలలో జరిగిన అక్రమ కేసులపై అన్యాయంగా హర్యానా పోలీసులతో జరిగిన వేధింపులతో జైలు జీవితం గడుపుతున్న హైదరాబాద్ వాసులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది అని కొలను శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి తో పాటు పి కృష్ణ, సతీష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో బిఆర్ఎస్కు భారీ షాక్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04): భారత రాష్ట్ర సమితికి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. తాజాగా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి నమ్మిన బంటు అయినా మీర్పేట్ పదవ డివిజన్ కార్పొరేటర్ ముద్దా పవన్ కుమార్, భారతీయ జనతా పార్టీ బీజేవైఎం అధ్యక్షులు ముఖేష్ యాదవ్ ఈ ఇద్దరు ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నాయకత్వంలో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అండదండగా ఉంటదని గడ్డం రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య వనమహోత్సవ వేడుకలు



మాడ్గుల, మేజర్న్యూస్ (ఏప్రిల్ 04):మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, అవురుపల్లి తదితర గ్రామాలలో ప్రజలు గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబీకులు, బంధువులతో కలిసి తమ వ్యవసాయక్షేత్రాలకు చేరుకొని విందు భోజనాలతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందోత్సాహాల మధ్య గడిపారు. ఆర్కపల్లిలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్ప్రజాపతి,కాంగ్రెస్ కిసాన్సెల్ మండలాధ్యక్షులు దండు శేఖర్గౌడ్, తాజా మాజీ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్ప్రజాపతి, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దండు కరుణాకర్గౌడ్ తదితరులు తమ తమ కుటుంబీకులతో వనమహోత్సవంలో పాల్గొన్నారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, అంగన్వాడీ టీచర్ పులికంటి గీత దంపతులతో పాటు కుటుంబీకులు, బంధువులు పులికంటి మొగులయ్య, పులికంటి వంశీకృష్ణ, వరుణ్ కుమార్ తదితరులతో కలిసి వనమహోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అదే విధంగా అవురుపల్లిలో గౌడ సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, తాజా మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్గౌడ్, సింగిల్విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గౌని సురేష్గౌడ్ తదితరులు వనమహోత్సవంలో పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు వనమహోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## విద్యార్థి చైతన్యకు కాసు శ్రీనివాస్రెడ్డి చేయూత



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఏప్రిల్ 04) : మండల పరిదిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన మల్లె మొగ్గల అంజయ్య చంద్రకళ కుమారుడు మల్లే మొగ్గల చైతన్య కెబి స్కూల్ హైదరాబాద్లో 5వ తరగతి చదువుతున్నాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ద్వారా అండర్ 14 విభాగంలో చైతన్య బౌలర్గా సెలెక్ట్ కావడం జరిగింది. కర్ణాటక రాష్ట్రంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్న సందర్భగా రవాణా ఖర్చులకు అతనికి కావలసిన సామాగ్రి ఇతర ఖర్చులకి ఆర్థికంగా ఇబ్బంది ఉండడంతో స్థానిక నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి, లింగరావుపల్లి మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, ఎంపీటీసీ జోగు రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్రెడ్డి, ద్వారా విషయం తెలుసుకుని విధ్యార్థి యొక్క ప్రతిభను గుర్తించిన శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి చైతన్యకు 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిజేయడం జరిగింది. విధ్యార్థి ప్రతిభను గుర్తించి, ఆర్థికంగా చేయూత అందించిన కాసు శ్రీనివాస్రెడ్డికి చైతన్య కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, తలకొండపల్లి ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు జోగు రమేష్ , అంజయ్య, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి, అంజి రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బర్ల రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పట్నం వైస్ చైర్మన్పై నెగ్గిన అవిశ్వాసం



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్(ఏప్రిల్ 04): పట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి పై అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో అనంతరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు సుమారు 17 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడంతో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఏప్రిల్ 4వ తేదీన మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి హాజరై బలనిరూపణ నిరూపించుకోవాలని కౌన్సిలర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే గురువారం ఉదయం 10:30 సమయంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ కౌన్సిలర్లు 2/3 వంతు మెజారిటీ కోరంతో కౌన్సిలర్లు హాజరు కావడంతో వైస్ చైర్మన్ పై అవిశ్వాసం నెగినట్లు ప్రకటించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు వైస్ చైర్మన్ పై ఎప్పుడు తేదీ నిర్ణయిస్తే అప్పుడే ఎన్నిక జరుపుతామని తెలిపారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవిశ్వాస తీర్మాన సమావేశానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్ పాల్గొన్నారు.

# వైభవంగా వనభోజనాల (చెట్లల్ల పండుగ) కార్యక్రమం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4 )ఆమనగల్లు మండలం మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం ప్రజలు వనభోజనాల కార్యక్రమాన్ని (చెట్లల్ల పండుగ) వైభవంగా జరుపుకున్నారు. ఉదయం వేళల్లో మహిళలు ఇండ్లలో పలు రుచికరమైన వంటకాలను తయారు చేసుకొని పిల్లాపాపలతో కలిసి వనంలోకి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆరగించారు. పలు గ్రామాల్లో పచ్చని వ్యవసాయ పొలాల వద్ద, మామిడి చెట్ల వద్ద వనభోజనాలకు వెళ్లారు. అనంతరం పిల్లాపాపలతో ఆటపాటలాడి సంతోషంగా గడిపారు.

# బదిలీపై వెళ్లిన ఎంపీడీవో లక్ష్మీనారాయణ

● కోట్పల్లి ఇన్చార్జి ఎంపీడీవోగా డానియల్

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): గత నెల రోజుల క్రితం బదిలీపై వెళ్లిన కోట్పల్లి ఎంపీడీవో లక్ష్మీనారాయణ గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శిలు ఎంపీడీవో కార్యాలయంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గత ఐదు సంవత్సరాలుగా కోట్పల్లి ఎంపీడీవోగా పనిచేసిన లక్ష్మీనారాయణ ప్రస్తుతం జనగాం జిల్లా దేవరుప్పల్ మండల్ ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. కోటిపల్లి మండలంలో ఎంపీ ఒగా పనిచేసిన డానియల్ ప్రస్తుత మండల ఇన్చార్జి ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్నారు. కోటపల్లి నూతన మండలం ఏర్పడ్డ 2019 నుండి 2024 ఫిబ్రవరి వరకు కొత్త మండలానికి ఎంపీడీవో గా వచ్చిన లక్ష్మీనారాయణ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేశారు.

కోటపల్లి కొత్త మండలాన్ని అభివృద్ధి పరచడంతో ఉన్నతాధికారుల మెప్పు పొందడంతో పాటు ఉత్తమ మండల ఎంపీడీవోగా పలు అవార్డులు పొందారు. కలుపుగోలుగా ఉంటూ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించి గ్రామాభివృద్ధిని



ముందుకు తీసుకెళ్లడంలో పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు అందించడాన్ని కార్యదర్శులు గుర్తు చేసుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రస్తుతం ఇన్చార్జి ఎంపిడిఓ నిర్వహిస్తున్న డానియల్, అన్ని గ్రామాల కార్యదర్శిలు శ్రీకాంత్, రాఘవేందర్, నర్సింలు, నాగరాణి, భరత్‌లతో పాటు ఉపాధి హామీ అధికారులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి సంతోష్ గౌడ్ రాజీనామా

● కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళే అవకాశం



సంతోష్ గౌడ్

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): బిఆర్ఎస్ పార్టీ కి చెందిన తాండూరు టౌన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్ రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు 2018లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వెంట ఉండి పార్టీ గెలుపు కోసం తమ వంతు కృషి చేశారు. తర్వాత పైలెట్ బిఆర్ఎస్‌పార్టీలో చేరడంతో ఆయన అడుగు జాడల్లో నడిచారు ఇప్పుడు నెలకొని ఉన్న పరిస్థితుల్లో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. మున్ముందు తన అనుచరులతో కలసి కాంగ్రెస్ పార్టీ లోకి చేరనున్నట్లు తెలుస్తుంది. ఎట్టకేలకు గతంలో కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సంతోష్ గౌడ్ సొంత గూ టికీ చేరుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కుంభకోణాలలో కూరుకుపోయిన రంజిత్ రెడ్డి

● సిఎం రేవంత్ రెడ్డి మంచోడే కాని కాంగ్రెస్ పార్టీ మంచిది కాదు ● బిజెపి నాయకుడు, మాజీ ఎంఎల్ఎ కెఎస్ రత్నం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): గుడ్లు, దాన, భూ కుంభకోణాలలో కూరుకుపోయిన వ్యక్తి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి అని బిజెపి నాయకుడు, మాజీ ఎంఎల్ఎ కేఎస్ రత్నం ఆరోపించారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని నాగేష్ గుప్త గార్డెన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, రంజిత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో వెనుకబడేశారని విమర్శించారు. బిజెపి చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండావిశ్వేశ్వర్ రెడ్డి నీతి, నిజాయితీ పరుడని ఆయన కొనియాడారు. సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా మంచి వ్యక్తి అన్నారు. విశ్వేశ్వరెడ్డి అధికారంలో ఉన్న పార్టీలోకి ఎప్పుడూ చేరలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే రంజిత్ రెడ్డిని ఓడించడానికి కంకణం కట్టుకున్నారని అన్నారు. హనుమాన్ మందిరాన్ని కూల్చి అపార్ట్మెంట్ నిర్మించినట్లు చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి మంచివాడే కానీ కాంగ్రెస్ పార్టీ మంచిది కాదన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడుతూ, చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి



కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిర్వహించే ప్రజా ఆశీర్వాద యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన వెల్లడించారు. అప్ కీ బార్ 400 సీట్ ఆయేగా అనే నినాదంతో ప్రజా క్షేత్రంలో వెళ్తున్నామని తెలిపారు. పార్లమెంటు లో ప్రజా సమస్యల పరిష్కారానికి గళం విప్పే వ్యక్తి కొండావిశ్వేశ్వర్ రెడ్డి అని కొనియాడారు. ఈ మీడియా సమావేశంలోబిజెపి నాయకులు కె.శివరాజ్, వివేకానంద రెడ్డి, పాండుగౌడ్, కెపి రాజు, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉండాలి

● దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి



దోమ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): ప్రాచీన కళల పునరుద్ధరణకు ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వాలని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అద్యక్షులు కె. రాజిరెడ్డి అభిప్రాయ పడ్డారు దోమ గ్రామంలో బుధవారం రాత్రి మహాభారతం విధి నాటకాన్ని స్తానిక నాయకులతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆధునిక యుగంలో అంతరించి పోతున్న కళలను ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి నాటకాల ద్వార ప్రజల్లో నీతి నిజాయితీ భక్తి భావం సమాజం లో గౌరవం లాంటి ప్రదర్శనలను చుయించ డానికి ప్రయత్నం చేస్తున్న బజన మండలి భక్తులకు మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ కుమార్ రెడ్డి,పార్టీ అధ్యక్షుడు గోపాల్ గౌడ్, యాదయ్యా గౌడ్,లు పాల్గొన్నారు. పూజల అనంతరం నాటకాన్ని ప్రారంభం చేశారు.

# డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి అధ్వర్యంలో కార్డన్ సెర్చ్

● 75 బైకులు, 3 ఆటోలు సీజ్



మాట్లాడుతున్న పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): పరిగి పట్టణంలోని తుంకుల్ గడ్డ పరిసర ప్రాంతాలలో గురువారం పరిగి డిఎస్పీ అధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరియైన పత్రాలు లేని 75 బైకులు, 3 ఆటోలు పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ... వాహనాలు డ్రైవింగ్ చెసే వారు సేఫ్ డ్రైవ్ చేయాలని సూచించారు. వాహనాల పత్రాలు ఉంచుకోవాలని, సెల్ ఫోన్ డ్రైవ్ చేయకూడదన్నారు. మైనర్ పిల్లలకు బైక్ డ్రైవింగ్ ఇవ్వకూడదన్నారు. గంజాయి డ్రగ్స్ వంటి వారికి దూరంగా ఉండాలన్నారు. ఎవ్వరైనా గంజాయి డ్రగ్స్ సరఫరా చేసినట్లయితే సంచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ వచ్చింది రైతులకు కష్టాలు తెచ్చింది

● విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం

● విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే తొలగించాలి

● పలువురు రైతుల డిమాండ్

పూడూరు,మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 04): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎనలేని నష్టం వాటిల్లుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కరవెల్లి గ్రామంలో 33 కెవి విద్యుత్ వైర్లు స్తంభం నెలకొరిగే విధంగా ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... వేసవికాలంలో వడగల్పులతో కూడిన ఈదురు గాలులు రావడంతో మొక్కజొన్న పంట విద్యుత్ వైర్లు తాకే మంటలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి క్షణం భయం భయంతో



నేలకొరిగిన స్థంబం

పంట పొలాల్లో పనులు చేస్తున్నామన్నారు. విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను గోసపెట్టకుండా ప్రభుత్వాలు రైతుల పక్షాన నిలబడాలని కోరారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి వైళ్లం తొలగించి విద్యుత్ స్తంభాలను సరి చేయాలని సూచించారు. లేనిపక్షంలో రైతులు రోడ్డెక్కి విద్యుత్ ఆఫీసులో ఎదుట ధర్నాలు రాస్తారోకోలు చేస్తా మని మండిపడ్డారు.



పొలంపై నుండి ఉన్న విద్యుత్‌వైర్లు

# దత్తాత్రేయ స్వామి వారి సన్నిధిలో మాజీ ఛైర్మన్ విఠల్ నాయక్

● ప్రతి ఒక్కరూ సేవ భావంతో మెలుగాలి

● మాజీ ఛైర్మన్ విఠల్ నాయక్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): తాండూరు మార్కెట్ కమిటి ఛైర్మన్ విఠల్ నాయక్ గురువారం నాడు కర్ణాటక రాష్ట్రంలో నిగా నుగాపుర్ లో వెలసి ఉన్న దత్తాత్రేయ స్వామి వారి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పూజలు చేసిన తర్వాత అలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ భక్తి బావలు పెంచుకోవాలి అని ఆయన అన్నారు సేవ కార్యక్రమాలు చేయడంలో కుడా ముందుకు రావాలి అని అన్నారు. అనంతరం తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కరణం పురుషోత్తం రావు తమ్ముని కుమారుడైన శ్రీవర్ధన్ వివాహ వేడుకలల్లో పాల్గొన్నారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నేత కరణం పురుషోత్తం రావు, సీనియర్ జర్నలిస్ట్ రాంచందర్, నేతలు తిమ్మైపల్లీ కృష్ణ కుమార్, శేఖర్, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ నేత మన నరేంద్ర మోదీ

- కుటుంబంలోని ప్రజా నాయకుడు మన మోదీ
- కేంద్రం నిధులతోనే రాష్ట్రం పోషణ
- చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): నిస్వార్థంతో నరేంద్ర మోదీ దేశ సేవ చేస్తున్నారని చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది. యాత్రలో భాగంగా ఆయన మంతాపూర్, కందనెల్లి, గాజీపూర్, గొట్లపల్లి, గింగుర్తి, అడికిచెర్ల, తట్టిపల్లి, నాగులపల్లి, గోపాల్ పూర్, పెద్దేముల్, మద్రిపల్లి గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వ రాట్లా డ ుత రా.. నరేంద్ర మోదీ దేశ ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నార న్నారు. స్వార్థ రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడడానికి నరేంద్రమోదీ కుటుంబాన్ని కూడా వదులుకొని పని చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిందని ఆయన తెలిపారు. ఖజానాలో డబ్బులు లేవంటున్న కాంగ్రెస్ నాయకులు.. ఎవరిని మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలను ముందుకు తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రాన్ని నడిపిన, నడిపిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆ విషయం ప్రజలకు తెలియకుండా మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమతమ గ్రామాల్లోని మౌలిక వసతుల సమస్యలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.



వాటన్నింటినీ సావధానంగా విన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. తాను ఎంపీగా గెలవగానే పనులను ప్రారంభిస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు భద్రేశ్వర్, లలిత, అమర్ నాథ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సూర్యకాంత్, పాండు, శ్రీను, కాశీ, ప్రభునాథ్, తులసీ, జనార్దన్, అరవింద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పరిగి నియోజక వర్గ బీఆర్ఎస్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ మధు సుదన్



సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మధు సుధన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): పరిగి నియోజక వర్గ బీ ఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ (యువజన విభాగం) అద్యక్షులు తెలుగు మధు సుధన్ గురువారం సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగు మధు సుధన్ మాట్లాడుతూ...చేవెళ్ల గడ్డ పై రంజిత్ రెడ్డి మరో సారి ఎంపి గా గెలవడం ఖాయమని పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సంక్షంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీకి షాక్

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్04):జల్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ ఖాలీ కానుందా... అంటే అవుననే అంటున్నారు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్లు.జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన 9 మంది కౌన్సిలర్లు ఒకేసారి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో గురువారం జల్ పల్లి మున్సిపాలిటీ రిప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, జల్ పల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇక్బాల్ బిన్ ఖలీఫా, పుష్పమ్మ,కొండల్ యాదవ్, సౌద్ అవల్గి,మజర్ అలీ, భాషమ్మ, శ్రవణ్ శంషుద్దీన్, జల్ పల్లి బీజేవైఎం ప్రెసిడెంట్ దూడల దిలీప్ గౌడ్ తోపాటు తుక్కుగూడ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, తుక్కుగూడ మాజీ సర్పంచ్ దేవరాయ సుధాకర్, సరూర్ నగర్ మాజీ జెడ్పిటిసి జిల్లేల నరేందర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోని సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేదని, మునిసిపాలిటీలో బిఆర్ఎస్ నాయకులు ఎవరికీ వారే యమునా తీరే అన్నట్టుగా ఉందన్నారు.గులాబీ పార్టీలో కార్యకర్తలను గుర్తించే స్థాయిలో నాయకులు లేరని అన్నారు.అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



## 7న మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు పరీక్ష

- డీఈఓ రేణుకాదేవి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్04):ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశానికి ఏప్రిల్ 7న పరీక్షను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశం కొరకు ఏప్రిల్ 7 ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు (ఆదివారం) 6వ తరగతి ప్రవేశ పరీక్ష , మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 7,8,9,10 వ తరగతులకు సంబంధించి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలోని సంబంధిత మండల కేంద్రాలలో గల ఆదర్శ పాఠశాలల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు సంబంధిత పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, మరే ఇతర సిబ్బంది కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకుని రాకూడదని ఆమె తెలిపారు.

# మణికొండలో బిజెపి ప్రచారం



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): పార్లమెంట్ ఎన్నికలు వస్తున్న నేపద్యంలో మణికొండ మున్సిపల్‌లోని రాజేంద్రనగర్ బిజెపి అసెంబ్లీ ఆద్వర్యంలో చెవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశర్‌రెడ్డి మద్దతుగా 3వ రోజు మణికొండ మున్సిపల్ పరిధిఓలని మణికొండ, శివపురి కాలనీ, శివాజీ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, కో కన్వీనర్ మహ లింగంగౌడ్ మరియు మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్, సెంట్రల్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి అంజన్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురయ్య, కాడెం సుధాకర్, జోగి రవి, రాజశేఖర్, ఎమ్.రాఘవరెడ్డి, శంకర్‌సింగ్, వివిధ డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, విజయ్‌కుమార్, భిక్షపతి యాదవ్, కౌన్సిలర్ వందన, శ్వేత, కో అప్షన్‌సభ్యులు సిద్దప్ప, లక్ష్మీ, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్యచారి, ఈ. నర్సింగరావు, శివకుమార్, అనితాదేవి, సంగీత, సుజాత, సరస్వతి, నర్సింగరావు, వెంకటేశ్, శంకర్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకలా మాజీ సర్పంచ్ గృహ ప్రవేశ కార్యక్రమం

## ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు



మాజీ సర్పంచ్ దంపతులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04):నందిగామ మండలం చాకలిదానిగుట్టతాండ గ్రామపంచాయతి తాజా మాజీ సర్పంచ్ జఠావత్ రాజునాయక్ గృహప్రవేశ కార్యక్రమం గురువారం వేడుకలా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కొత్తూర్ ఎంపిపి పిన్నింటి మధుసూధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగ న ర్సింహులు , ఎంపిటిసి కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నేతలు సుదర్శన్‌గౌడ్, కమ్మరి జనార్ధన్ చారి, జ్ఞానేశ్వర్, పాత్లావత్ శ్రీను నాయక్, జటావత్ లక్ష్మణ్ నాయక్ రాధాకృష్ణ గౌడ్, జటావత్ వెంకటేష్ నాయక్, సోమ్లా నాయక్, శ్రీను నాయక్, కాంట్రాక్టర్ బిక్షపతి తదితరులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ సర్పంచ్ రాజునాయక్ దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

అంతకుముందు గృహప్రవేశ పూజల్లో పాల్గొన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కొత్తూరు ఎంపిపి మధుసూదన్‌రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు గోవర్ధన్ గౌడ్, సుదర్శన్ గౌడ్ తదితరులు హాజరై మాజీ సర్పంచ్ దంపతులను అభినందించారు.